# సెంటిమెంట్ వరించేనా..?

- కార్యకర్తల మనోధైర్యమే గువ్వల ఆత్మ విశ్వాసం
- గెల్వలాంబ మాత ఆశీస్సులే గెలుపుకు నాంది:

ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అమ్మవారి సన్నిధిలో భీంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల దంపతులు

**అచ్చంపేట, అక్టోబర్16 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమం నాటి నుంచి ఏ పని మొదలు పెట్టిన వంగూరు మండల కేంద్రంలోని మహిమ కలిగిన శ్రీ గెల్వలాంబ మాత ఆశీస్సులతో ముందుకు సాగుతూ పనులను ప్రారంభించడం ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు అనవాయితీగా కలిసొచ్చింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా భీఫాం తీసుకొని నేరుగా వంగూరు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ గెల్వలాంబ మాత ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ వేసి విజయం సాధించి నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తూ రావడం కొనసాగింది ముచ్చటగా మూడోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ఆదివారం అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా భీఫాం తీసుకొని సోమవారం నియోజకవర్గంలోని వంగూరు, చారకొండ మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్రీశైలం దాబా దగ్గర నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ బైక్ ర్యాలీతో మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత ఆలయానికి చేరుకొని అమ్మవారిసన్నిధిలో భీఫాంను ఉంచిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి శాలు వాలతో సన్మానించారు. అనంతరంవీహెచ్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో 2 మండలాల కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి సారి ఎన్నికలకు ముందు భీఫాంతో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తే గెలుపు వరిస్తుందనే నమ్మకంతో ఈ సారి కూడా గెలుపువరించాలనే ఆశయంతోఅమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి తన సెంటిమెంట్‌తో ముందుకు సాగుతున్నారు.



భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**భారీ బైక్ ర్యాలీ:** వంగూరు మండలంలోని శ్రీశైలం దాబా నుంచి అచ్చంపేట వరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భీఫాంతో వచ్చిన గువ్వల దంపతులకు ఘన స్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో గువ్వల బాలరాజును మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంతో బైక్ ర్యాలీని నిర్వహించి గువ్వల దంపతులకు నూతన ఆనందోత్సవాన్ని కలిగించారు. కార్యకర్తల ఐకమత్యమే గువ్వల గెలుపుకు నాంది అని, కేరింతలతో ముందుకు సాగారు.

**అచ్చంపేట కోటపై గులాభి జెండా :** రానున్న ఎన్నికల్లో అచ్చంపేట ప్రజల ఆశీస్సులే అచ్చంపేట కోటపై గులాభి జెండా ఎగురుతుందని గువ్వల బాలరాజు పేర్కొన్నారు. రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా కొనసాగి అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి వారి కష్టా సుఖాల్లో పాలు పంచుకొని ముందుకు సాగానని ఆయన పేర్కొన్నారు. పార్టీ వీడిన నాయకులతో ఒరిగేదేమి లేదని, చుట్టపు చూపుగా వచ్చిపోయారే తప్ప పార్టీలో కొనసాగేందుకు కాదని, ఉద్యమ సమయంలో నాతో పాటు నడిచిన ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు నాతోనే ఉన్నారని, 2014లో 12వేల మెజార్టీ, 2018లో 10వేల మెజార్టీతో గెలిపించారని, రానున్న ఎన్నికల్లో 50వేల భారీ మెజార్టీతో గెలిపిస్తారనే నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తల మనోధైర్యమే కలిసికట్టుగా పయాణించడమే రానున్న ఎన్నికల్లో గెలుపుకు నాంది అని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన అచ్చంపేట కోటపై గులాభి జెండా ఎగురడం ఖామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు అంబేద్కర్, పూలే, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు కృష్ణారెడ్డి, రవీందర్, పీఎసీఎస్ చైర్మన్లు సురేందర్‌రెడ్డి, గుర్వయ్యగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, మండల నాయకులు గణేష్‌రావు, నరేందర్‌రావు, ఎల్లగౌడ్, డిండి బాలస్వామి, ప్రవీణ్‌రెడ్డి, లాలుయాదవ్, విజయేందర్‌గౌడ్, ఆనంద్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, అంజి, అంకుసురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, దేవా, మల్లేష్, రవి, హరినాథ్, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# మతం పేరిట రాజకీయాలు

◆యువతను తప్పుదోవ పట్టిస్తున్నరు: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ◆ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన బీజేపీ నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్16, ప్రభాతవార్త:** మతం పేరిట రాజకీయాలు చేస్తూ యువతను తప్పు దోవ పట్టిస్తున్న బీజేపీని ప్రజలను నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన 1వ వార్డు బీజేపీ బూత్ స్థాయి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ సహా 40మంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతం పేరుతో యువతను వాడుకుంటూ వారిని మభ్యపెడుతూ ఓట్లకోసం రాజకీయం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా యువకులు గ్రహించి అప్రమత్తంగా ఉండాలన్నారు. గత తొమ్మ దేండ్లుగా జడ్చర్ల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. జడ్చర్ల గతానికి ఇప్పటికీ చాలా అభివృద్ధి చెందిందని గతంలో తాగునీరు కూడా అందేది కాదన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులయ్యే పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్య క్రమంలో నాయకులు కౌన్సిలర్ బుక్క మహేశ్, చైతన్య చౌహాన్, పిట్టల మురళి, పాలాది రామ్మోహన్, బీకేఆర్, ప్రీతం, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** జిల్లాలో నూతన ఓటరు నమోదు కొరకు ఫామ్6 ఓటు షిఫింగ్ ల కొరకు ఫార్మ్ 8 ఈ నెల 31 వరకు సమయం ఉన్నందున నూతన ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఎన్నికలలో చేసే ఖర్చులపై అయన ఎక్స్పెండిచర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్. తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూజిల్లాలో ఓటర్ కార్డులు డిస్ట్రిబ్యూషన్ కొనసాగుతుందని, ఎన్నికల సమయంలో పిడబ్ల్యుడి వారికోసం, 80 సంవత్సరాలుపై బడిన వారి కోసం ఇంటి వద్దనే ఓటు వేసే సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు సూచించారు. వనపర్తి జిల్లాలో ఎన్నికలను ప్లాస్టిక్ రహితగా జరిగేలా ప్రతి ఒక్క రాజకీయ పార్టీ సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు, ఎన్నికలలో నిలబడే అభ్యర్థుల ప్రచార ఖర్చులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, జిల్లాలో ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ పి టీమ్స్ తిరుగుతుంటారని, వారు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం సిసి పకడ్బందీగా అమలయ్యేలా తనిఖీలు నిర్వహిస్తుంటారన్నారు. ఎవరి వద్దనైనా అనుమానాస్పదంగా 50 వేలకు మించి ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు ఉంటే డబ్బును వారు సీజ్ చేస్తారని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో చేస్తున్న ఖర్చులలో భగమైన పార్టీ సమావేశాల ఖర్చులు, డిజిటల్ స్క్రీన్లు, ఫ్లెక్సీల ఏర్పాటు తదితర ఖర్చులు, ఫర్నిచర్, టెంట్ హౌస్ సమాగ్రి, మైక్ స్పీకర్స్, ఎన్నికల్లో క్యాంపెయిన్ మెటీరియల్స్ కులయ్యే ఖర్చులు, ఎన్నికల ప్రచారంలో భాగంగా వాడే వాహనాలు(కార్లు, ఆటోలు మొదలగునవి), సమావేశాలల్లో కార్యకర్తల భోజనాలు ఖర్చులు వివిధ విభాగాల వారీగా అయ్యే ఖర్చుల ఎక్స్పెండీచర్రీ కమిటీ నిర్ణయించిన రేట్లు ను వివరించారు. ఎన్నికలలో అయ్యే ఖర్చులను ఎక్స్పెండజరీ కమిటీ నిర్ణయించిన మార్కెట్ రేట్లను అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించి వారి ఆమోదం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ఏ చిన్న ఖర్చైనా అది నమోదవుతుందని, దానిని ఎక్స్పెండిచర్ కమిటీ నమోదు చేస్తుందని సూచించారు. కావున అన్ని రాజకీయ పార్టీ నాయకులు చేసు ఖర్చులు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచారానికి కావలసిన అనుమతుల కోసం ఎన్నికల సంఘం ఇచ్చిన సువిధ ఆప్ ద్వారా ఆన్లైన్లోనే అందుతాయని రాజకీయ పార్టీ అభ్యర్థులు తమ లాగిన్ ద్వారా అందులో తమకు కావలసిన మైక్ స్పీకర్, సమావేశాలకు సంబంధించిన అనుమతులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకుంటే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి అనుమతలు అన్లైన్ ద్వారా అభిస్తాయని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే సి విజిల్ ఆప్ ద్వారా పైరులు ఎవరైనా లైవ్ లో కేషన్ నుండి ఫోటోలు, వీడియోలు తీస్తూ తమ ఫిర్యాదులను సి విజిల్ యాప్ ద్వారా అందిస్తారని, ఇది ప్రతి పైరునికి అందుబాలుటలో ఉంటుందని, ఈ యాప్ ద్వారా అందిన ప్రతి సమస్యను సంబంధిత ఎన్నికల అధికారులు 100 నిమిషాలలో ఆ సమస్యను చేదిస్తారని, సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్, ఎన్నికల ఆర్ఓ ఎస్ తిరుపతి రావు, నోడల్ ఆఫీసర్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులు, బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టీడీపీ, బహుజన సమాజ్ పార్టీ, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి తెలంగాణలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

- జెడ్పీచైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**చిన్నచింతకుంట, అక్టోబర్16, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ నిన్న విడుదల చేసిన బి ఆర్ ఎస్ మేనిఫెస్టో ప్రతిపక్షాలలో వణుకు పుట్టిందనిజెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ బడుగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న కెసిఆర్ కు రాష్ట్ర ప్రజలందరూ అండగా నిలబడాలని ఆమె కోరారు. సబ్బండ వర్గాల సంక్షేమం..స్వాలంబనే లక్ష్యంగా కేసీఆర్ మేని ఫెస్టో ఉండటం హర్షణీయమని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాల లబ్ది పొందేలా అర్హత ఉన్న తెల్ల రేషన్ కార్డుదారులకు ఐదు లక్షల భీమా కల్పించడం గొప్ప నిర్ణయం అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతు బంధును 16 వేలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం రైతాంగానికి భరోసా కల్పించారని ఆమె తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద పది లక్షల నుంచి 15 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ, అగ్రవర్గ పేదల పిల్లలకు గురుకులాల ఏర్పాటు చేస్తూ మేని ఫెస్టో పొందుపరచడం హర్షించదగ్గ పథకాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుంది అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అబివృద్ధి పరిచిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నీ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించాలన్నారు. సంక్షేమాన్ని ప్రతిబింబించేలా కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో పేదల సంక్షేమాన్ని అద్దం పట్టేలా ఉందని పార్టీ మండల అధ్యక్షులు కోట రాము అన్నారు. రైతు సంక్షేమ దృష్టిలో ఉంచుకొని రైతు భీమా, రైతు బంధు, ఆడబిడ్డ పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి అందించి వారికి పెద్దదిక్కుల ఉన్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కరుణాకర్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, బత్తుల బాలరాజ్, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, యాకోబు, పోర్ల వెంకటేష్, శివ శంకర్‌గౌడ్, మధుసుదన్ యాదవ్, కృష్ణయ్యయాదవ్ పాల్గొన్నారు.



# నిఘా యంత్రం..

◆కోడ్ అమలు నుంచే జిల్లాలో విస్తృతంగా తనిఖీలు ◆జిల్లాలో నాలుగు చెక్ పోస్టులు ◆రోజువారీగా వాహనాల తనిఖీలు ◆కొనసాగుతున్న బైండోవర్‌లు ◆ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వ్యక్తి పై కేసు నమోదు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్16, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో జిల్లా పోలీసు యంత్రాంగ నిఘా పెంచింది. అక్రమంగా తరలిస్తున్న నగదు సారించింది. షెడ్యూల్ విడుదలైన రోజునే గోపాల్ పేట మండలం బుద్దారం గండి, అమరచింత మండలం, పెబ్బేరు మండలం రంగాపూర్ వద్ద జాతీయ రహదారిపై, పెద్దమందడి మండలం మోజర్ల శివారు జాతీయ రహదారిపై చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఆయా చెక్‌పోస్టుల్లో 24గంటల పాటు పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ నగదు, మద్యం అక్రమ రవాణాపై కొరడాఝుళిపిస్తున్నారు. సాయంత్రం ఆరు నుంచి రాత్రి పది వరకు వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే ఎన్నికలనియమావళి ఉల్లంఘించిన వ్యక్తిపై కేసునమోదు చేశారు. షెడ్యూల్ విడుదలైన రోజునగదు, మద్యం, బెల్లం, సారా తయారీకి ఉప యోగించే నవసాగ్రాన్నిసీజ్ చేశారు. పట్టుబడిన నగదును ఆదాయ పన్ను శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడిం చాయి.

**కొనసాగుతున్న బైండోవర్‌లు :** జిల్లా వ్యాప్తంగా హత్యానేరం, రౌడీయిజం, ధౌర్జన్యాలు, వరుస దొంగతనాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేశారు. వారందరిని బైండోవర్ చేసేందుకు పోలీసులు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటి వరకు 26 మందిని బైండోవర్ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. వీరితో పాటు గత ఎన్నికల సమయంలో ఘర్షణలు, గొడవలకు పాల్పడిన వారు, తరుచూ గొడవలు చేస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారిని సైతం బైండోవర్ చేయనున్నారు.

**రోజువారీగా పట్టుబడిన నగదు, మద్యం:** ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చాక ఈనెల 9న జిల్లాలో సాయంకాలం 6 నుండి రాత్రి 8 గంటల వరకు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో న వనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.1,13,000 వేలు, కొత్త కోట పరిధిలోరూ.2,35,000, ఆత్మకూరు పరిధి నందు రూ.1,00,000. పానుగల్ పోలీస్ పరిధి నందు రూ.79,000 లు పట్టాబడ్డాయి. మొత్తం పట్టుబడిన రూ.5,27,000 లకు ఎలాంటి ఆధారాలు లేనందున అక్రమంగా తరలిస్తున్న డబ్బులను స్వాదీనం చేసుకొని ఆదాయ శాఖ అధికారులకు అప్పగించారు. 11 తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని భగీరథ చౌరస్తా నందు వాహనాల తనిఖీలో రూ.85,000లు, పెద్ద మందడి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్దూరు చెక్ పోస్ట్ నందు రూ.3,50,000 లు, మదనాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో



పెద్దమందడిలో వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాలు తనిఖీలోరూ.9,85,000ల నగదు లభ్యమైంది. మొత్తం రూ.14 లక్షల20 వేల నగదు సీజ్, 150 లీటర్లు మద్యం స్వాదీనం చేసుకున్నారు. 12 తేదీన జిల్లాలో వాహనాల తనిఖీలో రూ.4.65 లక్షల నగదు, 150 లీటర్ల మద్యం పట్టుకొని సీజ్ చేశారు. 14వ తేదీన జిల్లాలో వాహనాలు తనిఖీల్లో 1,53,000/నగదు, 143 లీటర్ల మాద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. 15వతేదీన వనపర్తి మండలం చిట్యాల దగ్గరొక వ్యక్తి మోటార్ సైకిల్ పై ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా రూ.70 వేల నగదు తీసుకొని వెళ్తుండగా, గోపాల్ పేట్ మండలం బుద్దారం గండి చెక్‌పోస్ట్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి నుండి 51,600లు నగదు పట్టుకున్నారు. మొత్తం రూ.1లక్ష 21 వేలు, ఘనపూర్, పెద్దమందడి, పెబ్బేరు, కొత్తకోట పోలీస్ స్టేషన్ల పరిధిలో 108 లీటర్ల మద్యం స్వాదీనం చేసుకున్నారు. ఎన్నికల ఉల్లంఘన. వ్యక్తి పై కేసు నమోదు పెబ్బేరు మండలం పాతపల్లి శివారు చింతల ఆంజనేయస్వామి ఆలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు ఈనెల 10న రెండువేల మందికి భోజనాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణ పై ఫిర్యాదు అందడంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా పరిగణించి కేసు నమోదు చేసినట్లు ఎస్పీ రక్షిత కె.మూర్తి తెలిపారు. పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంద పేర్కొన్నారు.



పెబ్బేరు, కొత్తకోట పరిధిలో వాహనాల తనిఖీలో పట్టుబడిన మద్యం

**గంజాయి రవాణాపై నజర్:** జిల్లాలోని పటుచోట్ల ఇప్పటికే గంజాయి సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. గంజాయితోపాటు డబ్బు, మద్యం ఇతర ప్రాంతాలనుంచి జిల్లాలోకి రాకుండా కట్టు దిట్టమైన చర్యలకు జిల్లా పోలీసు ఉన్నతిధికారులు ప్రణాళిక సిద్ధం వాహన తనిఖీలు నిర్వహిస్తునే జిల్లాలోకి ప్రవేశించే అన్ని ప్రధాన, సాధారణ రహదాలపై నిఘాపెంచినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

**జిల్లాలో నాలుగు చెక్‌పోస్టుల ఏర్పాటు:** అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజు నుంచి జిల్లాలో నాలుగు చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. జిల్లాలోని గోపాల్ పేట మండలం బుద్దారం గండి, అమరచింత మండలం, పెబ్బేరు మండలం రంగాపూర్ వద్ద జాతీయ రహదారి పై, పెద్దమందడి మండలం మోజర్ల శివారు జాతీయ రహదారి పై చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. రోజు వాహనాల తనిఖీలు చేస్తూ అనుమతి లేని నగదు, మద్యం స్వాధీనం చేసుకుంటున్నారు.

# అన్ని ఫారాలను తక్షణమే పరిష్కరించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్ ●ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** తుది ఓటరు జాబితా ప్రచురణ తర్వాత వచ్చిన అన్ని ఫారాలను పెండింగ్ లేకుం డా పరిష్కరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి రవినాయక్ ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా ర్యాంపులతో పాటు తాగునీరు, విద్యుత్తు, టాయిలెట్ సౌకర్యం ఉండేలా నిర్ధారించు కోవాలన్నారు. సోమవారం ఆయన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో తుది ఓటర్ జాబితా ప్రచురణ అనంతరం ఫారాల పరిష్కారం, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుది జాబితా ప్రకటించిన అనంతరం వచ్చిన అన్ని ఫారాలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులపై మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు తప్పనిసరిగా ఉండాలని, అలాగే టాయి లెట్ రన్నింగ్ వాటర్‌తో ఉండేలా చూడాలని, సంబంధిత పోలింగ్ కేంద్రంలో పెద్దగదులను మాత్రమే పోలింగ్‌కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గదికి విద్యుత్ కనెక్షన్‌తో పాటు, ప్లగ్‌లు, సాచెట్లు, ఇతర సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. భూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా వారి పరిధిలో అందరు ఓటర్లను గుర్తించగలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా నియమించిన అన్ని రకాల బృందాలు వారి కార్యకలాపాలలో చురుకుగా ఉండడమే కాకుండా ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పిం చాలన్నారు. అన్ని గ్రామాలు, పట్టాణాలలో వివిధ సందర్భాంలలో ఏర్పాటు చేసిన అన్ని ఫ్లెక్సీలను తీసివేయాలని, రాజకీయ ఫ్లెక్సిల తో పాటు, ప్రైవేట్ ఫ్లెక్సీలను సైతం తొలగించాల్సిందిగా ఆయన ఆదేశాల జారీ చేశారు. మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అనిల్ కుమార్, జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఏఈ ఆర్వోలు ఈవీడియో కాన్ఫరెన్స్ హాజరయ్యారు.

## కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్16, ప్రభాతవార్త:** టీపీసీసీ అధికార ప్రతినిధి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. బాలానగర్ మండలం కేతిరెడ్డి పల్లి గ్రామంలోని బీఆర్ ఎస్, బీజేపీలకు చెందిన దాదాపు 100మందికి పైగా నాయకులు చేయి గుర్తు పార్టీలో చేరారు. అదేవిధంగా జడ్చర్ల 22వ వార్డు పాతబజార్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకసారి బుచ్చిలింగం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకొచ్చిన ఆరు గ్యారంటీలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీది అరాచక అవినీతి పాలన అని ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువకులు, రైతులను కేసీఆర్ మోసం చేశారని పేర్కొన్నారు. నోటిఫికేషన్లు వేయక నిరుద్యోగులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. జడ్చర్లలోనే కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు.

## తెలంగాణ భవితకు బీఆర్ఎస్ మేనిపెస్టో భరోసా

-కాంగ్రెస్ పార్టీ పోటీయే కాదు, బీజేపి డిపాజిట్ కోల్పోవడం ఖాయం

-దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర, అక్టోబరు16 ప్రభాతవార్త:** తెలంగాణ భవితకు బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అసెంబ్లి ఎన్నికల మ్యానిఫెస్టో ఎంతగానో భరోస ఇస్తుందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్రలోని శ్రీనివాసగార్డెన్ పంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో ఎంతగానో ప్రజలకు ఉపయోగపడేలా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అసలు కాంగ్రెస్ పార్టీ పోటీయే కాదన్నారు. బీజేపి కూడ ఎన్నికల్లో డిపాజిట్ కూడ కోల్పోవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ అసెంబ్లి ఎన్నికల మ్యానిఫెస్టో చూసి ఆ రెండు పార్టీలకు దిమ్మతిరిగి పోయిందన్నారు. తమ మ్యానిఫెస్టో ఈ విధంగా ఉంటుందని విపక్షాలు ఊహించలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూడాలన్నదే బీఆర్ఎస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కాంగ్రెస్, బీజేపి పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమపథకాలు దేశానికే రోల్డుమాడలన్నారు. దేశంలో బీఆర్ఎస్‌ను చూసి బీజేపి నేర్చుకొంటుందన్నారు. ప్రధాని మోది సైతం తాము అమలుచేస్తున్న పథకాలను సైతం స్ఫూర్తిగా తీసుకొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్, బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, మూడా కార్యవర్గ సభ్యుడు రకుఐం రాజు, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మిగారి వెంకటేశ్, కొండ భాస్కర్‌రెడ్డి, శంకర్, మోహన్‌రెడ్డి, మాజీయంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, సయ్యద్ గౌస్, కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష, దొబ్బలి అంజనేయులు, మెడికల్ షాపు రాము, బీసు శ్రీనివాస్‌రెడ్డి, బైండ్లరాములు, యూత్ నాయకులు యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి, జకీ, రాధాకృష్ణలతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో అటుకుల బతుకమ్మ కార్యక్రమం

**దేవరకద్ర, అక్టోబరు 16 ప్రభాతవార్త:** కౌకుంట్లలో సోమవారం అటుకుల బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి వేడుల భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సమైఖ్య అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు గోవిందమ్మ, శిక్షణ ఉపాధ్యాయురాలు షాహీన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

## సంబండ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ గ్యారంటి..

**- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి**



**దేవరకద్ర,అక్టోబరు 16 ప్రభాతవార్త:** సంబండ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ గ్యారంటి ఇస్తుందని దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి అన్నారు.ఆయన సోమవారం మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ కొట్టింది సిక్సర్..అవుతుంది విన్నర్.. అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను ఆయన వివరించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఇస్తుందన్నారు.అలాగే నిరుద్యోగులకు నెలకు రూ.4వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తుందన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తుందన్నారు.వెనుకబడిన వర్గాల విద్యార్థులందరికి ఫీజు రియంబర్స్‌మెంట్,ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదికే రూ.2లక్షల ఉద్యోగాలు,అమరుల తల్లి తండ్రులకు రూ.25వేల పెన్షన్,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,భూమిలేని నిరుపేదలకు ప్రతి ఏడాది రూ.12వేలు,అంబేద్కర్ అభయహస్తం ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ఆర్థికసహాయం,ఇళ్ళులేని ప్రతి ఎస్సీ,ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలం ఇంటి నిర్మానానికి రూ.6లక్షలు,రూ.500లకే గ్యాస్ సిలిండర్,చేయూత కింద ప్రతి నెల రూ.4వేల పెన్షన్,18 ఏళ్ళు పై బడిన విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటర్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షల సాయం,రైతులకు,కౌలురైతులకు రూ.15వేలు పెట్టుబడి సాయం,ఎస్సీల రిజర్వేషన్లు 18శాతానికి పెంచడంతో పాటు ఎస్సీ వర్గీకరణకు గట్టి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీసుకొంటుందని కొండ ప్రశాంత్‌రెడ్డి అన్నారు.

## అన్నపూర్ణాదేవీ అలంకరణలో వాసవీమాత...

**వెల్దండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**దేవీ శరన్నవరాత్రోత్స వాలను పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలోని బుధవారపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గమాత వద్ద ప్రత్యేక పూజలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం వాసవీ మాత గాయత్రిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పూరి వజ్రలింగం, నాగలక్ష్మి, శివ భాగ్యలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన, సాహస్రనామావాళి పఠించారు.అనంతరం భక్తులకు అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య పూజల వల్ల శుభ ఫలితాలు దక్కుతాయని, ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఆలయంలో పూజలు నిర్వహిం చిన భక్తులను ఆర్యవైశ్య నాయకులు శివ్వ జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు శాలువా లతో సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు జూలూరి సైదులు, కార్యదర్శి పా లాది సంతోష్,కోశాధికారి పూరి అనిల్, వజ్రలింగం, పూరి రమేష్, సత్యనారాయణ, మిర్యాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు,అలంపల్లి కృష్ణ, బికుమాండ్ల శ్రీనివాసులుతో పాటు తదితరులు ఉన్నారు.



## రేపు నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం...

**వెల్దండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని ఎవీఆర్ గార్డెన్‌లో బుధవారం నిర్వహించే మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్‌తో కలిసి యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరవుతున్నారని, సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల వ్యూహంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో క్యాసరపు వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కాదూరాం, ఈదులపల్లి శ్రీను, నాగయ్య, శ్రీను, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## బీఆర్ఎస్ నాయకుడి మృతికి ఎమ్మెల్యే ఆల తీవ్ర సంతాపం..!!

**భూత్పూర్,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ నాయకుడు,భూత్పూర్ సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు వెల్కిచర్లకు చెందిన గోసుల నారాయణ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా విషయం తెల్సుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతుడి స్వగ్రామం వెల్కిచర్లకు వెల్లి గోసుల నారాయణ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి,తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.నారాయణ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,మండల పరిషత్ చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,ముడా డైరెక్టర్ మూస సాయిలుతో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ,సత్తూర్ అశోక్‌గౌడ్,అజీజ్,సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం రాములు తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ నుండి బిజెపిలో 20 మంది కార్యకర్తలు చేరిక

**అమరచింత,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చక 20 మంది కార్యకర్తలు సోమవారం అమరచింత మండల పరిధిలోని కృష్ణం పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ కార్యకర్తలకు బిజెపి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమాదిరెడ్డి జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అనేక నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిచేస్తుంటే టిఆర్ఎస్‌ప్రభుత్వం కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వడంలేదని దుష్ప్రాచారం చేయడం అన్యాయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో బిజెపి పార్టీ అధికారం చేపట్టబోతుందని ఆయన భీమ వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షతులై బిజెపిలో చేరుతున్నారని మక్తల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కురువ హరీష్,బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి,వీరితోపాటు పార్టీలో చేరిన వారు రఘు,చంద్రప్ప,బోయ అంజి,చెన్నప్ప, సురేందర్,మేస్త్రి ఆంజనేయులు,కృష్ణయ్య,జస్వంత్,ముని అప్ప తదితరులు ఉన్నారు.



# గాయత్రి మాత అలంకరణలో వాసవిమాత దర్శనం...



అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం



గువ్వల దంపతులను సన్మానిస్తున్న నిర్వాహకులు, యూత్ సభ్యులు

**కల్వకుర్తి, అక్టోబర్16 ప్రభాతవార్త:**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కల్వకుర్తి పట్టణంలో అంగరంగా వైభవంగా కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. సోమవారం పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవీమాతను గాయత్రి దేవీగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలకు హాజరయ్యారు. అవోపా ఆధ్వర్యంలో మహిళలకు అమ్మవారి చిత్రపటానికి కళ్ల గంతలు కట్టుకొని తిలక ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, వెల్దండ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్‌బాబు ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.విద్యార్థినులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ప్రధాన కార్యదర్శి బాదం రాము, కోశాధికారులు శివ,శ్రీనివాస్, అర్ధం కోటేశ్వర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు సోమవారం వాసవీమాతను గాయత్రి దేవీ అలంకరణలో అలంకరించారు.ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ మాట్లాడుతూ ఆలయంలో అత్యంత వైభవోపేతంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9 రోజుల పాటు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలను శ్రీనివాస సిండికేట్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**కొలువుదీరిన దుర్గామాతకు గువ్వల దంపతుల ప్రత్యేక పూజలు**

**వంగూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**వంగూరు మండల కేంద్రంలోని శ్రీగెల్వలాంబ మాత ఆలయప్రాంగణంలో గెల్వలాంబమాత యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత సోమవారం గాయత్రి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.వంగూరు మండల కేంద్రానికి వచ్చిన ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దంపతులు దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా దుర్గమాత నిర్వాహకులు, గెల్వలాంబ మాత యూత్ సభ్యులు గువ్వల దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సుమన్, రాఘవేందర్, వెంకటేష్, మహేష్,యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది

**వెల్దండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తామని చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మెనిఫెస్టోను ప్రజలెవ్వరు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 డిక్లరేషన్లను సవరణ చేసి మెనిఫెస్టో అని చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. నేడు రాష్ట్రంలో ప్రజలు సీఎం కేసీఆర్‌ను నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి తక్కలపల్లి శేఖర్, నాయకులు రాజుయాదవ్, అంజయ్య, మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్, హరికిషన్‌నాయక్, పుల్లయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**రాచూర్‌లో క్రికెట్ టోర్నీ ప్రారంభం..** మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఆర్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రొత్సహించడంలో విఫలమయ్యారని, క్రీడాకారులకు అన్ని అవకాశాలు కల్పిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా కారులు విజయం సాధించి దేశాన్ని క్రీడల్లో అగ్రభాగాన నిలుపుతారన్నారు. అనంతరం క్రీడాకారులతో కలసి కొద్దిసేపు క్రికెట్ ఆడారు. నిర్వాహకులు గున్నెళ్ల శ్రీనివాసులును ఎమ్మెల్సీ అభినందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, సర్పంచ్ రామచంద్రారెడ్డి, నాయకులు శేఖర్, మధుసూదన్‌రెడ్డి, శేఖర్, యాదయ్య, శ్రీశైలం, వెంకటేష్, చందు, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్సీ

## ప్రజలు మేల్కొవాలి... తెలంగాణ ద్రోహిని తరిమికొట్టాలి...

**- గ్రామాల్లో అభివృద్ధి శూన్యం...**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** రెండు పర్యాయాలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు మోసపోకుండా తెలంగాణ ద్రోహిని తరమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తెల్కపల్లి మండలం గౌరారం గ్రామంలో ప్రజా చైతన్యయాత్ర నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే పేదల సంక్షేమానికి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలతో పాటు వ్యవసాయ భూమిని పంపిణీ చేయడం జరిగిందని, 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రకటించి హామీలన్నింటిని అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500లు, రూ.500లకు సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణించే పథకాన్ని ప్రవేశ పెడుతామన్నారు. ప్రతి సంవత్సరం 15వేల రూ॥లు రైతులకు అందిస్తున్నామని, కౌలు రైతులకు కూడా 12వేల రూ॥లు చెల్లించడం జరుగుతుందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లకు అదనపు గది నిర్మాణానికి రూ.3లక్షల రూ॥లను, ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నీటిని అమలు చేస్తామన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి వ్యవసాయ భూ పంపిణీ, రైతు రుణమాఫీ ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం హామీలను అమలు చేయలేదన్నారు. గౌరారం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు బోయ మల్లయ్య, రామచంద్రయ్య, పుల్లయ్య, శ్రీనులు, తిమ్మాజిపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ జంగయ్య, రైమన్, ముబారక్, బాబా, మన్యం, మిక్కం బాలకృష్ణ, నరసింహ్ములు, చెన్నయ్య, సైదులు, బాలయ్య, మల్లేష్, మల్లేష్‌యాదవ్, మాధవులు, బోయ కృష్ణ, శివ, రాములు, వెంకటయ్యలతో పాటు పలువురు పార్టీని వీడి రాజేష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తాడూర్ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, తెల్కపల్లి జెడ్పీటీసీ సుమిత్ర, వైస్ ఎంపీపీ నిర్మల, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పర్వతాలు, సాయిలీల, శివారెడ్డి, బిక్కుకుమార్, తిమ్మాజిపేట మైనార్టీ జిల్లా ప్రెసిడెంట్ హబీబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉస్మాన్, రవూఫ్, శ్రీనివాస్, బహదూర్, దేవస్వామి, దానం బాలరాజు, మాధవ్, వెంకటయ్య, వరుణ్‌కుమార్, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



పార్టీలోకి చేరిన నాయకులతో కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

## యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి సేవలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బీఫాం తీసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు సోమవారం యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించారు.యాదాద్రిలక్ష్మినరసింహస్వామిని దర్శించుకోవడం అనవాయితీగా వస్తుందని,మరోసారి నాగర్‌కర్నూల్‌లో గులాబిజెండాను ఎగురవేసి హ్యాట్రిక్‌విజయాన్ని నమోదుచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఫాంతో స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.




## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,అక్టోబరు 16 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు సోమవారం రైతులు విక్రయానికి 8 కింటాళ్ల హంస ధాన్యాన్ని తీసుకవచ్చారు.అయితే అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.2099 ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.2089 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## సాహితీవేత్తకు ఘన నివాళి..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** జడ్చర్లలో సోమవారం సంస్కార భారతి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన తెలుగు పండిత్ సాహితీ వేత్త గోనెల ఆంజనేయులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అనాథ వృద్ధులకు నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ అధ్యక్షురాలు బాలమణి, శిరీష,సరిత, దేవి , సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ గోపాల్ గౌడ్ పాల్గొన్నారు.



## కౌకుంట్లలో కాంగ్రెస్ గడపగడపకు..



**దేవరకద్ర,అక్టోబరు 16 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చాలా బాగుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి కిషన్‌రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ఓబిసిమండల అధ్యక్షుడు పాపిగాని అంజనేయులు,వార్డు సభ్యులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవరకద్ర,అక్టోబరు 16 ప్రభాతవార్త:** దేవరకద్రలో బిసి కాలనీలో అనారోగ్యంతో మృతిచెందిన శిరీష కుటుంబానికి స్థానిక మాజీ యం పీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు సోమవారం రూ.5వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు.మృతురాలి కుటుంబ సభ్యులను ఆమన పరామర్శించారు.ఈకార్యక్రమంలో నామకులు మెడికల్‌షాపు రాము,గోపాల్, వెంకటేశ్,భవాని శంకర్,కురుమూర్తి,రాజ తదితరులు పాల్గొన్నారు.



## కౌకుంట్లలో అటుకుల బతుకమ్మ..

**దేవరకద్ర,అక్టోబరు 16 ప్రభాతవార్త:** కౌకుంట్లలో సోమవారం అటుకుల బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి వేడుల భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సమైఖ్య అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,వార్డు సభ్యులు గోవిందమ్మ,శిక్షణ ఉపాధ్యాయురాలు షాహీన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్రలో పూర్వ ఉపాధ్యాయుల అత్మీయుల సమ్మేళనం..

**- ఇంతవరకు విద్యార్థులు,ఇప్పుడు ఉపాధ్యాయులు**

**- ఆత్మీయ సమ్మేళనంలో కొత్తఒరవడి**

**- పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు**

**దేవరకద్ర,అక్టోబరు 16 ప్రభాతవార్త:** ఇంతవరకు పూర్వ విద్యార్థులు అత్మీయుల సమ్మేళనాన్ని నిర్వహించి అందరూ కలసి పూర్వ ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానిస్తారు.కాని ఇప్పుడు దానికి భిన్నంగా జరిగింది.పూర్వ ఉపాధ్యాయులే అత్మీయుల సమ్మేళనాన్ని నిర్వహించి విద్యార్థులను ఆహ్వానించారు.దీనికి మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వేదికైంది.పూర్వ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల సమక్షంలో కలువాలన్న ఉద్దేశ్యంతోనే ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ విధంగా పూర్వ ఉపాధ్యాయులే ఇలాంటి సమ్మేళనాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి.ఎక్కడ కూడ ఇలాంటి సమ్మేళనాలు జరు గలేదు.దేవరకద్రలో సోమవారం పూర్వ ఉపాధ్యాయుల అత్మీయుల సమ్మేళనాన్ని నిర్వహించారు.పూర్వ ఉపాధ్యాయుడు మాధవరెడ్డికి వచ్చిన ఈ అలోచనతో ఆయన అధ్వర్యంలో ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 1983-84,1985-86,1 988-89,1989-90,1990-91,4992-93,1993-94 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.



దేవరకద్రలో పూర్వ ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



సమ్మేళనానికి హాజరైన పూర్వ ఉపాధ్యాయులు

**పుష్ప వర్షంతో స్వాగతం..**

ఈ సందర్భంగా ముందుగా స్థానిక ఫ్లైఓవర్ వంతెన ప్రారంభం నుండి పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు స్వాగతం పలికి పుష్ప వర్షం కురిపింస్తూ స్వాగతం పలికారు.అనంతరం స్థానిక పోచమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి స్థానిక శ్రీనివాసగార్డెన్ వరకు ఊరేగింపుగా వెళ్ళారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ ఉపాధ్యాయులను బ్యాచ్‌ల ప్రకారం తమ తమ గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి శాలువాలు, మెమొంటోలతో వారిని సత్కరించారు.

అందరూ కలసి భోజనాలు చేశారు.రోజంతా అందరూ కలసి మెలసి హాయిగా గడిపారు.తమ తమ ప్రసంగాలలో పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరేసుకొన్నారు.సెల్ఫీలు దిగి తమ సరదాలు తీర్చుకొన్నారు.చనిపోయిన పూర్వ ఉపాధ్యాయులకు రెండు నిముషాలు పాటించి వారికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కేబి,నరసింహ్మలు,పెద్ద మాదవరెడ్డి,చిన్న మాధవరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,అబ్దుల్‌గని,రామాచారి,మధుసూధన్‌రెడి,వెంకటయ్య,చింతన్న,తిరుమలాచారి,రాజయ్యగౌడ్,రవీందర్,సత్యన్న,కొట్టరం రాజశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అమ్మవారి అభిషేకాలు అలంకరణ...?

**నారాయణ పేట ప్రతినిధి,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి గుడుల్లో దుర్గా దేవత మూల మూర్తిలకు అభిషేకాలు అలంక్రణ నిత్య పూజలు నైవేద్యాలతో భక్తులు సమర్పించి పరవశించి పోతుంటారు.కానీ మక్తల్ పట్టణంలో కొలువై ఉన్నా అతి పురాతనమైన నల్లజానమ్మ అమ్మవారికి రెండువారాలు అమ్మవారి మూలమూర్తికి ఇవి పూజారులు జరపరు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభం రోజు విశేష అభిషేకాలు. అర్చనాలు అలంకరణ చేసి ఘఠం స్థాపన చేసి రేండు వారాల తర్వాత పున్నమి రోజు అమ్మవారి మూలమూర్తికి నిత్య పూజలు నైవేద్యాలు అభిషేకాలు ప్రారంభిస్తారు.ఇది అనాదిగా కోనసాగుతున్న ఆచారం.మక్తల్ పట్టణంలో దాదాపు ఎనిమిది వందల సంవత్సరాల కిందట మక్తల్ పట్టణానికి ఉత్తరం వైపు గుట్ట పై వెలిసిన నల్లజానమ్మ ఐదు అడుగుల నల్లటి ఘండ శిలా రుద్ర ఉత్తరం వైపు గుట్టపై వెలిసిన నల్లజానమ్మ ఐదు అడుగుల నల్లటి ఘండ శిలా రుద్ర రూపీణిగా యుద్దం



కు బయలుదేరే వీరదుర్గామాతగా ఖడ్గం.త్రిశూలం.డాలు దరించి మేలివేసిన మీసం తో రౌద్ర రూపంలో రాక్షస సంహరం కోసం అమ్మవారు బయలుదేరా అన్నట్లుగా అమ్మవారు మందిరంలో కొలువై ఉంటారు.అమ్మవారి రౌద్ర రూపాన్ని శాంతి పర్చడానికి గాను దుర్గాష్టమి రోజు బలి కార్యక్రమాని పూజార్లు నిర్వహించడం జరుతుంది.రెండు వారాల తరవాత పున్నమి రోజు అమ్మవారికి విశే అభిషేకాలు. అలంకరణ నిత్య పూజలు తిరిగి ప్రారంభం మౌవుతాయి.

## ముదిరాజ్ యువత గ్రామకమిటీ ఎన్నిక..

**మాగనూరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** తెలంగాణ ముదిరాజ్ మహా సభ నారాయణ పేట జిల్లా యువత మగనూరూ మండల లో ఉజేలి గ్రామం కమిటీ వేయడం జరిగింది.అధ్యక్షులు గుడెసే రాము ఉపాధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి అంజప్ప కోశాధికారి బంగి సంజియ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు.తెలంగాణ ముదిరాజ్ మహా సభ నారాయణ పేట జిల్లా యువత అధ్యక్షులు గాసం నర్సింహా ముదిరాజ్ నారాయణ పేట జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ ముదిరాజ్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజులు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని అందుకు గ్రామ గ్రామాన యువత చేయడం జరుగుతుంది.ఉన్నారు.గ్రామ కమిటీల ద్వారా గ్రామాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని వారు ఆకాంక్షించారు.తెలంగాణ ముదిరాజ్ మహా సభ నారాయణ పేట జిల్లా మగనూరు మండలం అధ్యక్షులు బస్వరాజు కే మారుతి కర్జి వార్డు నెంబర్ పాల్గొన్నారు.

## సగర కార్పోరేషన్ ఏర్పాటుకు సహకారం..

**కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సాధించుకుందాం**

**సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** సగర కార్పోరేషన్ ఏర్పాటుకు సహకారం అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.సోమవారం వనపర్తి మండలం రాజపేట సమీపంలో ఏర్పాటు చేసిన తాపీ మేస్త్రీలు,సగరుల సమావేశంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తులు,ఉపాధులు మారుతున్నాయని అన్నా,గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి తోడ్పాటునందించడం జరుగుతుందని వెల్లడించారు.సగరుల చేతుల్లోనే ఆకర్షణీయమైన కట్టడాల నిర్మాణం జరుగుతుందని,ఈ మధ్యకాలంలో ఉపాధి కోసం ఇతర కులాల వారు కూడా నిర్మాణరంగంలోకి అడుగుపెట్టారని గుర్తు చేశారు. రాబోయే ప్రభుత్వంలో సగరుల సమస్యలన్నీ కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ రాష్ట్ర సభ్యులు మోదాల పురుషోత్తం,సగరసంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్,బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి చీర్ల విష్ణుసాగర్,సగర సంఘంనాయకులు ఆర్పీ ఆంజనేయులు,చిలుక సత్యం,పోతులపల్లి రాజు,మురళిసాగర్,గోవర్దన్ సాగర్,పల్లె సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజుల తండాలలో ఇంటింటి ప్రచారం..!!

**భూత్పూర్,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల భూత్పూర్ మండలంలోని పలు తండాలలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారానికి సోమవారం శ్రీకారం చుట్టారు.భూత్పూర్ మండలంలోని పెద్దతండా, నల్లగుట్ట తండా,బోరోన్గుట్ట తండాలలో విస్తృతంగా పర్యటిస్తూ బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని గిరిజన మహిళలను అభ్యర్థించారు.గిరిజన మహిళలు ఆల మంజుల తిలకం దిద్ది తమ ఓటును బీఆర్ఎస్‌కే వేస్తామని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే సతీమణి వెంట మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ఎంపిపి ఛైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి నాయకులు కదిరే అశోక్‌రెడ్డి,తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, మేకల సత్యనారాయణ,గడ్డం రాములు, బోరింగ్ నర్సింహులు,రాము రాథోడ్,బాలకోటి నాయక్, గోపాల్ నాయక్,అంజి నాయక్,అజ్జు,సత్తూర్ అశోక్‌గౌడ్ తదితరులున్నారు.



## ఎన్నికల ఖర్చు కింద రూ.లక్ష అందజేత

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నికల ఖర్చు నిమిత్తం బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ రూ.లక్ష చెక్కు రూపంలో సోమవారం సాయంత్రం వనపర్తి పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతల సమావేశంలో అందజేశారు.ఈ ఎన్నికల్లో నామినేషన్ ఇతర అవసరాల కోసం ఈ మొత్తం వాడుకోవాలని,వనపర్తి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న మీ కోసం ఈ 41 రోజులు దీక్షతో పనిచేసి ప్రజలను ఒప్పించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామని అన్నారు.



## ప్రమాదకరంగా మారిన మాన్ హెూల్స్

**వీపనగండ్ల,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** వీపనగం డ్ల మండల కేంద్రంలోని నరసింహ నగర్ నుండి అంబేద్కర్ నగర్ దగ్గరలోని ఆరో వార్డు లో డ్రైనే జ్ మాన్ హెూల్స్ పైన మూతలు లేకుండా ఉండి చాలా ప్రమాదకరంగా ఉన్నాయని వార్డు ప్రజలు అంటున్నారు.ప్రజలు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి గిర్ని దగ్గర నుండి మూడు మాన్ హెూల్స్ కప్పు లేకుండా కొన్ని నెలల నుండి గిర్ని దగ్గర నుండి మూడు మాన్ హెూల్స్ కప్పు లేకుండా వాహనదారులకు,వృద్దులకు, చిన్న పిల్లలకు,పాదాచారులకు ప్రమాదకరంగా ఉన్నాయని,ఒకవేళ విద్యుత్ లేని సమయంలో చీకటిగా ఉన్నప్పుడు తెరిచి ఉన్న మాన్ హెూల్స్ కనిపించక మాన్ హెూల్స్ లో పడే ప్రమాదం ఉన్నదని అంటున్నారు.అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎలాంటి ఉపయోగం లేదని ఆరోవార్డ్ ప్రజలు,వాహనదారులు అంటున్నారు. అధికారులు వెంటనే స్పందిచి మాన్ హెూల్స్ పైన మూతలు బిగించాలని ఈ సందర్భంగా ప్రజలు విజ్ఞప్తి చేశారు.



పైకప్పులేని మాన్ హెూల్



# ప్రారంభమైన దేవిశరన్నవరాత్రి వేడుకలు..

**- వివిధ అలంకరణలలో కొలువుదీరిన దుర్గామాత - వివిధ అలంకరణలలో దర్శనమిచ్చిన అమ్మవారు**



దేవరకద్ర వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు



దేవరకద్రలో విద్యుత్‌బల్బుల అలంకరణలో వాసవిమాత అలయం





దేవరకద్రలో అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న దంపతులు

**దేవరకద్ర,అక్టోబరు 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం రాత్రి దేవిశరన్నవరాత్రి వేడుకలు అంగరంగా ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా దేవరకద్ర,లక్ష్మీపల్లి కరకదుర్గామాత ఆలయాలలో అమ్మవారు వివిధ అలంకరణలలో భక్తకోటికి దర్శనమిచ్చారు. దాదాపు 9 రోజుల పాటు అమ్మవారిని సాంప్రదాయ రీతిలో పూజలు చేయడానికి ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.

**దేవరకద్రలో..** దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకల సందర్బంగా దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారు మొదటి రోజు సోమవారం అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు దుర్గామాత అమ్మవారు ఈ వివిధ అలంకరణలో దర్శనమివ్వనున్నారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు కొండశ్రీనివాస్‌రెడ్డి,తిప్పారెడ్డి, భాస్కర్,శేఖర్‌లతో పాటు పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**వాసవిమాత ఆలయంలో బాలత్రిపురసుందరి అలంకరలో..**

దేవరకద్రలోని శ్రీ వాసవిమాత ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు మొదటి రోజు సోమవారం బాలత్రిపురసుందరి అలంకరలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్బంగా నవగ్రహ మంటపారాధన పూజా కార్యక్రమాని నిర్వహించారు. ఈ దేవాలయంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిద అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవస్థానం పూజారి హరి శంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం ఛైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,గుద్దేటి మంజుల రాణి,హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**లక్ష్మీపల్లిలో అలంకరణలో..**

దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్బంగా దుర్గామాత అమ్మవారు స్వర్ణ కవచదుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా సంబురాలు..!!

**- ఓ వైపు బతుకమ్మ సంబురాలు.. మరో వైపు దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాలు..**

**- గల్లీ గల్లీలలో బతుకమ్మ పాటలు.. ఆలయాల్లో దుర్గామాత భక్తిగీతాలు..**

**- ఊరంతా సందడి చేస్తోన్న శరన్నవరాత్రుల ఉత్సవాల సంబరాలు..**



ముద్దపప్పు బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ సంబరాలు ఆడుతున్న ఆరో వార్డు ఆడపడుచులు

**భూత్పూర్,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** ఓ వైపు బతుకమ్మ పాటల సంబురాలు,మరో వైపు దుర్గామాతను కొలిచే శరన్నవరాత్రులతో గడిచిన మూడ్రోజులుగా ఊరూరా సందడి నెలకొంది.ఈ నెల 14 నుంచి బతుకమ్మ సంబురాలు,ఈ నెల 15నుంచి దుర్గా మాతను విభిన్న రూపాలలో కొలిచే శరన్నవరాత్రులు ఆరంభం కాగా పల్లెలు, పట్టణాలల్లోని గల్లీలు తీరుతీరు పూల బతుకమ్మలు,రోజొక రూపంలో దర్శనమిచ్చే దుర్గాదేవి మాత భక్తిగీతాలతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది.2014లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించారు.నాటి నుంచి నేటి వరకు ప్రతీ ఏటా శరన్నవరాత్రులు ఆరంభమయ్యే రోజుకు ఒక రోజు ముందుగానే బతుకమ్మ పండుగను తెలంగాణ మహిళలు,ఆడపడుచులు,బాలికలు ఎంతో ముచ్చటగా,ఎంతో సంబురంగా నిర్వహిస్తున్నారు. ఈ పండుగను ప్రభుత్వ ఉద్యోగినులు,ఇతర అధికారులు సైతం ఎంతో ఘనంగా నిర్వహిస్తూ తమ కార్యాలయాల వద్ద పెద్ద నిలువెత్తు బతుకమ్మలను పేర్చి సర్వాంగసుందరంగా తీర్చి దిద్ది సంబురాలు నిర్వహిస్తున్నారు. బతుకమ్మను మహిళలు తొమ్మిది రోజులు జరుపుతారు. తొలి రోజు ఎంగిపూల బతుకమ్మ,రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ,నాల్గో రోజు నానబియ్యం బతుకమ్మ,ఐదో రోజు అట్ల బతుకమ్మ,ఆరో రోజు అలిగిన బతుకమ్మ,ఏడో రోజు వేపకాయల బతుకమ్మ,ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ,తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ అని రోజుకో రకంగా తీరొక పువ్వులతో అందంగా అలంకరించి పసుపుతో గౌరమ్మను తయారు చేసి పూల మధ్యలో ఉంచి అందంగా పూలతో పేర్చిన బతుకమ్మలను గ్రామ, పట్టణ కూడళ్లు, చావడీలలో ఉంచి మహిళలు, ఆడపడుచులు,బాలికలు,అమ్మలక్కలూ చుట్టూ బొడ్డెలేస్తూ కోలాటాల పాటలు పాడుతారు..'ఒక్కేసి పువ్వేసి సందమామ..రామ రామ రామ ఉయ్యాలో..' అంటూ బొడ్డెమ్మలతో పాటలు పాడుతూ ఊరంతా సందడి చేస్తుంటారు.తొమ్మిది రోజులు తీరొక పువ్వులతో కొలిసిన అనంతరం పదోరోజు సమీపంలోన కొలను,బావులు, తటాకాలలో బతుకమ్మలను జలప్రవేశం చేస్తారు. ఇక దుర్గా శరన్నవరాత్రులలో అమ్మవారిని(దుర్గాదేవి) అమావాస్య మరుసటి రోజు నుంచి తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలలో కొలుస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.తొలిరోజు శైలపుత్రి,బాలా త్రిపురసుందరి,రెండో రోజు గాయత్రీ దేవి,మూడో రోజు అన్నపూర్ణాదేవి,నాల్గో రోజు కాత్యాయని దేవి, ఐదో రోజు లలితా దేవి,ఆరో రోజు శ్రీలక్ష్మి,దేవి,ఏడో రోజు మహా సరస్వతీ దేవి,ఎనిమిదో రోజు మహిషాసుర మర్ధిని, తొమ్మిదో రోజు రాజరాజేశ్వరిదేవి(దుర్గాదేవి)గా భక్తులు వివిధ రూపాలలో కొలుస్తూ తరిస్తుంటారు.శరన్నవరాత్రుల సందర్బంగా ఆయా ఆలయాల్లో దుర్గామాత నిలువెత్తు విగ్రహాలను ప్రతిష్ఠించి విభిన్న రూపాలలో భక్తులు కొలుస్తారు.

**ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**వీపనగండ్ల,అక్టోబర్ 17,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ కాలనీ ఆరో వార్డులో ముద్దపప్పు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.తెలంగాణ సాంస్కృతిక పండుగలో భాగంగా సోమవారం ముద్దపప్పు బతుకమ్మను సాంప్రదాయ బద్దంగా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేటట్టుగా రకరకాల పూలతో ఆడపడుచులు అలంకరించారు.ఈ సందర్బంగా బతుకమ్మ పాటలకు ఆడపడుచులు బతుకమ్మ ఆడి ముద్దపప్పు బతుకమ్మను చెరువులో గౌరమ్మకు సాంప్రదాయ బద్దంగా పూజలు చేసి వదిలారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు దుర్గ భవాని,శైలజ,ఎల్లమ్మ, సుగుణ, బుద్దమ్మ సుందరమ్మ,శైలజ,చిన్నారులు దేదీప్య,కీర్తన,సిరి,రూప శ్రీ గాయత్రి సహస్ర,మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి కల్లబొల్లి కబుర్లు..!!

**- ఆచరణకు నోచని హామీలు,గ్యారంటీలు..**

**- 6గ్యారంటీలు కర్నాటకలో ఏమయ్యాయి?**

**- సీఎం కేసీఆర్ పేదల కష్టాలు తెలిసిన నేత..**

**- భూత్పూర్ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్,మండల పరిషత్ ఛైర్మన్లు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,కదిరే శేఖర్‌రెడ్డి,మనెమోని తదితరులు

**భూత్పూర్,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** 2004నుంచి 2014వరకు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలకు ఏం ఒరగబెట్టిందని,ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పే కల్లబొల్లి మాటల్ని తెలంగాణ ప్రజలెవరూ విశ్వసించరని,కాంగ్రెస్ పథకాలు నమ్మతగినవి కావని,అవి కేవలం ప్రజల్ని మభ్యపెట్టి,ఓట్లు దండుకోడానికేనని మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ఎంపిపి ఛైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ అన్నారు.ఆరు గ్యారంటీలతో కర్నాటకలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఆ పథకాలను అమలు చేయలేకపోయిందని విమర్శించారు.సోమవారం భూత్పూర్ పట్టణంలోని మున్సిపల్ ఛైర్మన్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల కష్టాలు తెలిసిన మహా నేత అని అన్నారు.పేదలకు అడగకుండానే అన్ని సౌకర్యాలు కల్పించే గొప్పనాయకుడని పేర్కొన్నారు.తమ మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ కాపీ కొట్టాడని చెప్పే టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి 2014లో ఏం పదవిలో ఉన్నాడో గుర్తెరగాలని,తమ నేత సీఎం కేసీఆర్ 2014లోనే పేదల సంక్షేమాన్ని కాంక్షించి ఇవే పథకాలను మ్యానిఫెస్టోను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని,మారుతున్న కాలానికనుగుణంగా, పెరుగుతున్న జీవనప్రమాణాల దృష్ట్యా,ధరలకనుగుణంగా వాటిని రెట్టింపు చేసి అమలు చేస్తున్నారని సంగతిని కాంగ్రెస్ గుర్తెరగాలని హితవు చెప్పారు.దేశంలోని ఏ రాష్ట్రంలో చేపట్టని,అమలు చేయని సంక్షేమ పథకాలు తమ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు.రైతు బంధు,రైతు బీమా,ఫించన్లు,డబుల్‌బెడ్ ఇళ్లు,గృహలక్ష్మి,కల్యాణలక్ష్మి,షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని స్పష్టం చేశారు.ఆరోగ్యశ్రీ కింద రు.15లక్షల వరకు వైద్య సేవలందించే బృహత్తర కార్యక్రమాలను సీఎం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు.ముఖ్యంగా నిత్యావసరమైన వంటగ్యాస్ సిలెండర్ ధరను కేవలం రు.400లకే అందిస్తామని,మండుతున్న సిలెండర్ ధరలను తగ్గించి మహిళలకు సీఎం కేసీఆర్ ఎంతో మేలు చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ మీద లేనిపోని విమర్శలు,ఆరోపణలు చేయడం పరిపాటైందని విమర్శించారు.ఇటువంటి చీఫ్ పాలిటిక్స్‌ను రేవంత్ రెడ్డి మానుకోవాలని వారు హితవు పలికారు.తెలంగాణలో 2024లో బీఆర్ఎస్ హాట్రిక్ సాధిస్తుందని,సీఎంగా కేసీఆర్,దేవరకద్ర ఎమ్మెల్యేగా అల హాట్రిక్ సాధిస్తారని అన్నారు.విలేకరుల సమావేశంలో సింగిల్ విండో ఛైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్,కోఆప్షన్ సభ్యుడు అజీజ్,పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,మేకల సత్యనారాయణతో పాటు నాయకులు సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు,బజారు పరుశురాం,గడ్డం శ్రీనివాసులు,గడ్డం బీమాస్వామి,మాల వెంకటేష్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారంలో వంశీ, ఎమ్మెల్సీలు

**- పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

**కల్వకుర్తి,అక్టోబర్ 16 ప్రభాతవార్త:** సమైక్య పాలనలో ప్రజలు పడుతున్న బాధలు చూసి నేనున్నానని భరోసాను కల్పించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాకు బహుమతిగా ఇద్దామని సీడబ్ల్యూసీ నేత, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మండలం మాలెపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాల హామీలపై సీడబ్ల్యూసీ నేత, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి లతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన మాటలను నమ్మవద్దని, తాము ప్రకటించిన 6 గ్యారెంటీలను సీఎం కేసీఆర్ కాపీ కొట్టారన్నారు. మన ప్రాంతానికి కేఎల్ఐ కాల్వల ద్వారా సాగునీరు రావడానికి ఎంతో కృషి చేశానని, భూ నష్ట పరిహారం కోసం హైకమాండ్‌తో కొట్లాడి నష్ట పరిహారం అందించానని ఎమ్మెల్సీ తెలిపారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కల్వకుర్తి అభివృద్ధిని విస్మరించారని, కేఎల్ఐ కాల్వల్లో మట్టికూడా తీయలేకపోయారని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి చేశారో, నేను చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దమని ఎమ్మెల్సీ తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, నారాయణరెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీని పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## ద్రోహం చేసిన కుటుంబానికి కాంగ్రెస్ టికెట్..!

**అభివృద్ధి చేస్తే అగౌరవం... - ఉదయపూర్ డిక్లరేషన్ ఏమైంది...**

**కార్యకర్తల అభిప్రాయమే నా నిర్ణయం - మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** నిరంతరం కాంగ్రెస్ పార్టీని ఓడించడమే కాకుండా శాసనమండలిని అధికార పార్టీలో విలీనం చేసిన నేర చరిత్ర కలిగిన దామోదర్‌రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం దారుణమని పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు తాను పార్టీలో చేరిన నాటి నుంచి పనిచేసిన తనకు టికెట్ కేటాయించకపోవడంపై టీపీసీసీ అధ్యక్షులు రాష్ట్ర నేతలు సమాధానం చెప్పాలని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి నేటి వరకు పార్టీ అభివృద్ధి కోసం ప్రభుత్వ వైఫల్యాలపై పార్టీ ఇచ్చిన పిలుపును విజయవంతం చేసేందుకు వేలాది మందిని ఈ ప్రాంతం నుంచి తరలించిన తనను కాదని నియోజకవర్గ ఎల్లలు తెలియని వ్యక్తికి పార్టీ టికెట్ కేటాయిస్తుందని ప్రశ్నించారు. టికెట్ కేటాయింపులో ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని, మూడు పర్యాయాలు వరుసగా ఓడిపోయిన నేతకు టికెట్ ఇవ్వరాదని, ఐదు సంవత్సరాలు పార్టీ అభివృద్ధి కోసం పనిచేయని నేతకు టికెట్ ఇవ్వరాదని తీర్మానం చేశారని, వాటిని తుంగలో తొక్కి సర్వేల పేరుతో రాష్ట్ర నాయకత్వం టికెట్ కేటాయించడం సరికాదన్నారు. తాను ఎప్పుడు సొంత నిర్ణయం తీసుకోలేదని, రాజకీయాలను కార్యకర్తల అభిప్రాయం మేరకే పనిచేస్తానని, నామినేషన్ గడువు లోపు తన వైఖరిని స్పష్టం చేస్తానని తెలిపారు. టికెట్ కేటాయింపులో తనకు జరిగిన ద్రోహంపై జాతీయ నాయకులు దృష్టి సారించాలని, తనను బుజ్జగించేందుకు వచ్చిన మాణిక్యం ఠాక్రే, జానారెడ్డి, చిన్నారెడ్డి లాంటి నాయకులకు తాను వివరించడం జరిగిందన్నారు. తనను రాజీ అడిగే హక్కు పార్టీ నేతలకు లేదన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాయకులు కోటయ్య, లక్ష్మయ్య, మిద్దె రాములు, అర్జునయ్య, పాండు, నిజాం, సత్యం, భీముడు, అహ్మెద్ పాష తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం

# ఎన్నికల మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే**

**- ప్రిసైడింగ్ అధికారుల శిక్షణలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించాలని, జిల్లాలో జరుగుతున్న 2023 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, కావున ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పూర్తిగా చదివి పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్, బిజినపల్లి, తాడూర్, తెల్కపల్లి మండలాల ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించి శిక్షణ తరగతులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికల్లో కొన్ని మార్పులను చేసిందన్నారు. ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని సంబంధిత ట్రైనింగ్ కేంద్రాల్లోనే వినియోగించుకునేలా ఏర్పాటు చేసిందన్నారు. అదే విధంగా గత ఎన్నికల్లో యం 2 రకానికి చెందిన ఈవీఎం యంత్రాలను ఉపయోగించగా ఈ సారి కొన్ని రకాల అక్రిడేషన్లతో యం 3 ఈవీఎం యంత్రాలను వినియోగిస్తుందన్నారు. ప్రిసైడింగ్ అధికారులు ఈవీఎం యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ రోజున ప్రతి 2 గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని పారదర్శకంగా అందజేయాలన్నారు. ఎన్నికల నిర్వహణపై ప్రతి అధికారికి 4 స్థాయిల్లో శిక్షణ ఉంటుందని, ఎన్నికల అధికారులకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహణ, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ తదితర విధులు పోలింగ్ రోజున నిర్వహించాల్సిన, నిర్వహించకూడని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నాగర్‌కర్నూల్ మండలానికి చెందిన 110 మంది పీఓలకు గాను 101 మంది ప్రిసైడింగ్ అధికారులు, బిజినపల్లి మండలానికి చెందిన 86 మందికి గాను 78 మంది, తాడూర్ మండలానికి చెందిన 44 మందికి గాను 39 మంది, తెల్కపల్లి మండలానికి చెందిన 64 మంది పీఓలకు గాను 58 మంది పీఓలు శిక్షణకు హాజరైనట్లు తెలిపారు. నేటి ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా తరగతులకు 304 మంది పీఓలు హాజరు కాగా 28 మంది పీఓలు గైర్హాజరైనట్లు ట్రైనింగ్ నోడల్ అధికారి నర్సింగరావు తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో శిక్షణ నోడల్ అధికారి డీఆర్‌డీఏ నర్సింగ్‌రావు, డీపీఓకృష్ణ, డీఈఓగోవిందరాజులు,జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ రాజశేఖర్‌రావు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ సర్వీసుల నుంచి శిక్షణ నిమిత్తం నాగర్‌కర్నూల్ జిల్లాకు వచ్చిన 25 మంది ఏఎస్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఏఎస్‌ఓలు 5 రోజుల పర్యటనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన విధానం, వారి ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనా వేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు ఎలా ఉన్నాయో, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, వాటన్నింటిని డేటా రూపంలో సేకరించాలన్నారు. ప్రతి గ్రామంలో హరిత హారం క్రింద నర్సరీలను ఏర్పాటు చేశారని, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి గ్రామానికి ట్రాక్టర్, డంపింగ్ యార్డ్ వంటివి ఏర్పాటు చేశామని, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎలా ఉన్నాయో చూడాలని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి కల్పన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, రైతు బంధు, రైతు భీమా పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని కోరారు. గ్రామ స్థాయిలో సుమారు 40 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారందరితో అన్ని వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ నిమిత్తం వచ్చిన ఏఎస్‌ఓలను 5 గ్రూపులుగా విభజించి నాగర్‌కర్నూల్, తాడూర్, తెల్కపల్లి,కల్వకుర్తి నాలుగు మండలాలను కేటాయించి ఒక్కొ మండలంలోని నల్లవెల్లి, తాడూర్, వేపూర్, రాంరెడ్డి, తాళ్లపల్లి గ్రామాలు కేటాయించడం జరిగిందని, ఒక ఇన్‌చార్జి అధికారితో పాటు వారికి అవసరమైన సమాచారమివ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి అక్టోబర్ 20వరకు 5 రోజుల పాటు గ్రామీణ ప్రాంత ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఢిల్లీ కేంద్ర సచివాలయానికి సంబంధించిన అసిస్టెంట్ సెక్షన్ అధికారులు గ్రామీణ ప్రాంతంలో అధ్యయనంలో పాల్గొన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణా, మహబూబ్‌నగర్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌చార్జి గోపాల్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ప్రజలు మోడీ పాలన కోరుకుంటున్నారు..

**కేంద్ర పాడి పరిశ్రమల శాఖ మాత్యులు పురుషోత్తమరూప్ల**

**కల్వకుర్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తున్న దేశ్‌కి నేత మన భారత ప్రధాని నరేంద్రమోడీ అని, ప్రతి సంక్షేమ పథకాన్ని ఢిల్లీ నుంచి నేరుగా లబ్ధిదారుడికి అందిస్తున్నది బీజేపీ పార్టీ అని కేంద్ర పాడి పరిశ్రమల శాఖ మాత్యులు పురుషోత్తమరూప్ల అన్నారు. పట్టణంలోని కళ్యాణ్‌నగర్‌లో బీజేపీ పార్టీ సోమవారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విజయ సంకల్ప సభకు ముఖ్య అథితులుగా కేంద్ర పాడి పరిశ్రమల శాఖ మాత్యులు పురుషోత్తమరూప్ల, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పురుషోత్తమరూప్ల మాట్లాడుతూ తెలంగాణలో 9 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మించామని అబద్ధాలు చెప్పి డబ్బులు దండుకుందని, ప్రతి గ్రామ పంచాయతీకి నేరుగా అభివృద్ధి కోసం మధ్యవర్తిత్వం లేకుండా జిల్లా, మండల అధికారుల ప్రమేయం లేకుండా నేరుగా లక్షల్లో నిధులు అందించిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందన్నారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ కొంత మంది పదవుల కోసం పార్టీలు మారుతున్నారు తప ్ప ప్రజలు వారి వెంట లేరనే విషయాన్ని గ్రహించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అంతర్గతంగా ఒక్కటే అన్నారు. అవినీతి, వ్యతిరేక పాలన ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం బీజేపీ పార్టీని గెలిపించాలని, కల్వకుర్తి అభ్యర్థి ఆచారిని భారీ మెజార్టీతో గెలిపించుకొని కల్వకుర్తి అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. ఆచారి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ పిలుపునిచ్చారు. అనంతరం పలు మండలాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు కేంద్రమంత్రి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, ఆయా మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మంజుల, హరిప్రసాద్, దుర్గప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, కృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డి, నర్సిరెడ్డి, నరసింహ, నిరంజన్‌గౌడ్, సురేందర్‌గౌడ్, రవిగౌడ్, గిరిధర్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి ఉన్నారు.

## రూ.39లక్షల 49వేలు పట్టివేత..

**చిన్నచింతకుంట, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసుల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. సోమవారం లాల్‌కోట చౌరస్తాలో అంతరాష్ట్ర రహదారిపై పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నల్గొండ జిల్లాకు చెందిన ఆరుగురు వ్యక్తుల నుంచి రూ.39లక్షల 49వేల 900 పట్టుకున్నట్లు ఎస్ఐ ఆర్.శేఖర్ తెలిపారు. సూరిశెట్టి సంతోష్ నుంచి రూ.6 లక్షలు, ఖమ్మం శ్రీశైలం నుంచి రూ.5.20 లక్షలు, వల్లూరి శేఖర్ నుంచి రూ.5,71లక్షలు, పండుగ లింగస్వామి నుంచి రూ.6,63లక్షలు, బోయ నరసింహ నుంచి రూ.5,95,200లక్షలు, మాద్గుల ఆంజనేయులు నుంచి రూ.6లక్షలకు నగదుకు ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో రూ.35లక్షలు 49వేల 900లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న డబ్బులను ఎన్నికలకు సంబంధించి ట్రెజరీ కార్యాలయానికి అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ రాజాపూర్ మండలాధ్యక్షుడు వెంకటేశ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** జడ్చర్లలో బుధవారం నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బంగారి వెంకటేశ్ పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా సోమవారం ప్రజా ఆశీర్వాద సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు మండలం నుంచి పెద్దఎత్తున తరలాలని కోరారు.

## ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా..

**బాలానగర్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ప్రజాసా ్వమ్య వ్యవస్థలో ప్రజలకు గాని, ప్రతిపక్షాలకుగాని ప్రశ్నించే స్వేచ ్ఛ కూడా తెలంగాణ ప్రభుత్వంలో లేదా అని కాంగ్రెస్ పార్టీ బాలానగర్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్ ప్రశ్నించారు. శుక్రవారం బాలానగర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోతీఘనపూర్‌లో గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవం సందర ్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను నిలదీస్తే దాడులు చేయడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను దూషించడం దాడులు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలో అనిరుధ్ రెడ్డి అందరికీ అండగా ఉంటారని ఆయన్నే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్, నరసింహారెడ్డి, సోమ్లానాయక్, మల్లేష్‌యాదవ్, దశరథ్, ప్రవీణ్‌యాదవ్, రఫీక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## టంకరి శివప్రసాద్‌కు ఎమ్మెల్సీ కవిత అభినందన



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు టంకరి శివప్రసాద్ యాదవ్‌ను ఎంతో మందికి రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడడం గొప్ప విషయమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందించారు. ఈమేరకు హైదరాబాద్‌లో ఆమెను శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటికే సుమారు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో 5వేల మందికి పైగా రక్తదానం, ప్లాస్మా దానం చేయడం చేస్తూ వారి ప్రాణాలు కాపాడడం అభినందనీయమన్నారు.

## ఎక్సైజ్ శాఖలో ఎందుకు బదిలీ చేయరు..

**టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఎక్సైజ్ శాఖలో కుపప దగ్గర పనిచేస్తున్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని టీపీసీఈ అధికార ప్రతినిధి, స్పోక్స్‌పర్సన్ జి హర్షవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలోఆయన మాట్లాడారు. ఎక్సైజ్ శాఖ అధికారులు అధికార పార్టీ నేతలకు అండగా ఉంటున్నారని ఆరోపించారు. చట్టం ప్రకారం ఒక ప్రాంతంలో రెండు మూడు సంవత్సరాలకు మించి ఉద్యోగం చేయరాదని, కానీ ఈ శాఖలో మాత్రం ఏండ్లకు ఏండ్లు ఒకే దగ్గర అధికారులు పాతుకుపోవడం ఏంటని ప్రశ్నించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ విషయంపై శ్రద్ధ సారించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, మీడయా ఇన్‌చార్జి బెనహర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి**

**కోయిలకొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి కోరారు. కోయిలకొండ మండలంలో వేలాదిగా కార్యకర్తలు బైక్ ర్యాలీగా గులాబీ దండు కదిలింది. మండలంలోని శేరీ వెంకటాపూర్ గ్రామం నుంచి మొదలైన ర్యాలీ బురుగుపల్లి,నల్లవెల్లి, ఖాజీపూర్ గ్రామాల గుండా సాగింది. ఈ సందర్భంగా కోయిలకొండలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని సాగునీరు ఇవ్వడమే మిగిలిందని రానున్న రోజుల్లో సాగునీరందించి బీడు భూములను సస్యశ్యామలం చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలఅభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ శశికళభీంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మోదీపూర్ రవి, మల్లయ్య యాదవ్, రైతు కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

## జిల్లాలో విస్తృతంగా ఎక్సైజ్ దాడులు



దాడులు నిర్వహించి పట్టుకున్న వాటిని సీజ్ చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** జిల్లాలో సోమవారం నిర్వహించిన ఎక్సైజ్ దాడుల్లో 3వేల కిలోల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి ఫసియోద్దిన్ తెలిపారు. తెల్కపల్లి స్టేషన్ పరిధిలో నిర్వహించిన రైడ్స్‌లలో 3వేల కిలోల బెల్లంతో పాటు 200కిలోల ఆలమ్,ఒక ఆటో స్వాధీనంతో పాటు 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి ఇద్దరని అరెస్ట్ చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి అచ్చంపేట, కొల్లాపూర్, తెల్కపల్లి, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ స్టేషన్లలో విస్తృత దాడులు చేస్తూ ఇప్పటి వరకు సారాకు సంబంధించి 38 కేసులు, 293 లీటర్ల నాటుసారా, 450 కిలోల ఆలమ్, 9290 లీటర్ల బెల్లం ఊట, 3178 కిలోల నల్లబెల్లం, 5 వాహనాలను స్వాధీనం చేసుకొని 20 మందిని అరెస్ట్ చేసి52 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. బెల్ట్ షాపులకు సంబంధించి 15 కేసులు 56 లీటర్ల మద్యం, 45 లీటర్ల బీర్ స్వాధీనం చేసుకొని 13 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.14లక్షల 50వేల విలువ ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లా పరిధిలోని 67 వైన్స్ షాపులను తనిఖీ చేసి లైసెన్స్ దారులందరికి ఎన్నికల నియమావళిని వివరించి అన్ని రికార్డ్స్‌లను అడిట్ చేస్తున్నట్లు జిల్లా అధికారి ఫయాజుద్దిన్ తెలిపారు.

## చిన్నారెడ్డికి టికెట్ ఇస్తే నేను రెబెల్‌గా పోటీ చేస్తా

**● మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**



రాజు కృష్ణ దేవరావును సన్మానిస్తున్న సతీష్ యాదవ్

**వనపర్తి క్రైం,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధిష్టానం వనపర్తి అసెంబ్లీ స్థానాన్ని చిన్నారెడ్డికి ప్రకటిస్తే రెబల్ గా బరిలో ఉంటానని మాజీ కౌన్సిల్, అఖిల పక్ష ఐక్యవేధిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు.నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రాజా కృష్ణ దేవరావుతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం రాజా కృష్ణ దేవరావును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. సీనియర్ నాయకులు మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అనేక పదవులు అనుభవించిన అనుభవించి (సచ్చే వయస్సులో) ఈ వయసులో సీటు కావాల్సి వచ్చిందాని అవమానించి రేవంత్ రెడ్డి మాట్లాడటాన్ని తప్పు పట్టారు.అదే వయసులో ఉన్న చిన్నారెడ్డిని బహుబలి అంటూ నిన్న కితాబు ఇస్తూ అతనికి టికెట్ రెండవ లిస్టులో ఇస్తామంటూ నీవు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఈ చర్యలతో తేటతెల్లం మవుతుందన్నారు.చిన్నారెడ్డికి టికెట్ ఇస్తే వనపర్తిలో ఐక్యవేదిక అధ్యక్షునిగా ఎమ్మెల్యే నామినేషన్ దాఖలు చేస్తానని ప్రకటించారు.అయ్యా రేవంత్‌రెడ్డి ఉదయపూర్ డిక్లరేషన్లో బీసీలకు 50 శాతం అంటూ 34 సీట్లకు మల్లికార్జున కార్గే ద్వారా ప్రకట ఇప్పించలేదని నిలదీశారు.బీసీల సీట్లు అమ్ముకుంటూ ,గెలవనిచోట అతిధి తక్కువ సీట్లు ఇప్పిస్తునావంటే నీకు బీసీల పైన ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు.బీసీలకు 40 సీట్లు ఇవ్వకుంటే బీసీలు అంతా ఏకమై నీకు బొందపెడతారని పేర్కొన్నారు.బీసీలపై అనుచిత వాక్యలు చేస్తే నీకు బీసీల ఓట్లు వేయరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**దేవరకద్ర, అక్టోబరు16 ప్రభాతవార్త:** దేవరకద్రలో బిసి కాలనీలో అనారోగ్యంతో మృతిచెందిన శిరీష కుటుంబానికి స్థానిక మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు సోమవారం రూ.5వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు. మృతురాలి కుటుంబసభ్యులను ఆమన పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మెడికల్‌షాపు రాము,గోపాల్,వెంకటేశ్,భవాని శంకర్,కురుమూర్తి, రాజ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు దిక్కుల ఫామ్ హౌస్ కట్టుకున్న మంత్రి

**● ప్రాజెక్టు నిర్మాణానికి కమిషన్ల రూపంలో దండుకొన్న అధికార పార్టీ నాయకులు ● బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** ఎమ్మెల్యేగా గెలవక ముందు నాలుగు ఎకరాలు లేని వ్యక్తి..నేడు మంత్రిగా నాలుగు దిక్కుల ఫార్మ్ హౌస్ కట్టుకున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి విమర్శించారు.సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన బీజేపీ అసెంబ్లీ బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకతర్వన భారతదేశం విశ్వగురువుగా రూపుదిద్దుకొని,జీ 20 దేశాల సమావేశ నిర్వహణ,మేక్ ఇన్ ఇండియా ద్వారా భారత్ లోనే తయారీ,దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లు ఆమోదం, చంద్రయాన్ 2 ద్వారా సౌత్ పోల్లో అడుగుపెట్టిన ఘనత మనకే దక్కిందన్నారు. ఎయిర్పోర్ట్ రైల్వేలైన్ల,జాతీయ రహదారుల అనుసంధానంతో దేశం అభివృద్దిలో ముందంజలో పరుగులు పెడుతుందని అనుసం ధానంతో దేశం అభివృద్దిలో ముందంజలో పరుగులు పెడుతుందని కొనియాడారు.పాలమూరు రంగారెడ్డి తోజిల్లా సస్యశ్యామలమవుతుందని ,పెద్ద పెద్ద ఇండస్ట్రీలతో రైస్‌బౌల్‌గా మారనుందని గొప్పలు చెప్పిన కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి 32వేల కోట్ల అంచనాలతో ప్రాజెక్టు ప్రారంభించి నేటికి దాదాపు 60 వేల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. తాజాగా ఒక విశ్వసనీయత గత ఏజెన్సీ నిర్వహించిన సర్వేలో బీజేపీ రాష్ట్రంలో 55 సీట్లకు పైగా గెలిచే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వ మేనని..వనపర్తి గడ్డమీద కూడా చలామణి అవుతున్న నిరంజన్ రెడ్డిని ఓడించి నిరంజన్ రెడ్డి అవినీతి బినామీ చరిత్రను వనపర్తి ప్రజలు ముందు ఉంచుతామని హెచ్చరించారు.అందుకు నియోజకవర్గంలోని నాయకులు,కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేసే నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ఇచ్చార్జి బోను పల్లి ప్రతాప్,బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు సబిరెడ్డి వెంకట్‌రెడ్డి,బి కృష్ణ,అశ్వద్దామ రెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి,మున్నూరు రవీందర్ జింకల కృష్ణయ్య,బి శ్రీశైలం,డి నారాయణ,కేతూరి బుద్దన్న,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా నాయకులు కుమారస్వామి,పెద్దిరాజు,భాశెట్టి శీను,చెన్నయ్య,గొర్ల బాబురావు,బోయల రాము,అనుజ్ఞరెడ్డి,రాజశేఖర్ గౌడ్,మండల అధ్యక్షులు దేవేందర్,నవీన్ రెడ్డి,రమేష్,భగవంతు,వెంకటస్వామి,ఆంజనేయులు,అజయ్ గౌడ్, అరవింద్‌రెడ్డి,సూగురురాములు,రాయన్న,నందిమల్ల రవి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి**



సమావేశానికి హాజరైనా మండల స్థాయి నాయకులు కార్యకర్తలు

**ఖిల్లాఘనాపురం,అక్టోబర్16,ప్రభాతవార్త:** ఘనాపురం మండల పరిధిలోని గట్టుకడి పల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.మంత్రి వెంట మండల స్థాయి జిల్లా స్థాయి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.అనంతరం స్థానిక సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వనపర్తి బిఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సాగు,తాగు నీళ్ల తెలంగాణ ఘన విజయం అని రాబోయే వందేళ్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు మన ప్రభుత్వం చేపట్టాం తెలంగాణ పునర్నిర్మాణం కోసమే గత 60.70 ఏళ్లలో ఎదుర్కొన్న అవస్థలు తొలగించే వ్యస్థ కోసం పునర్నిర్మాణం చేపట్టాం కేసిఆర్ పరిపాలన ప్రజలు ఆదరుస్తున్నారని అని ప్రజల ప్రధానమైన సమస్యలను తీర్చుకుంటే వచ్చాం అని అన్నారు. ఒకప్పుడు తాగునీళ్ల కోసం బోర్లు,బావులు,బోరింగుల చుట్టూ తిరిగిన దుస్థితి నుంచి పూర్తిగా ఆ సమస్యలను పూర్తిగా రూపుమాపాం నీటి కోసం పడ్డ కష్టాలను రూపుమాపడానికి ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా నీళ్ల తెచ్చాం దీక్షగా పనిచేసి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీటి కష్టాలను తీర్చాం పదేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజల కళ్ల అని అన్నారు.నియోజకవర్గా నాయకులు కాని మండల నాయకులు అందరు 41 రోజులు బీఆర్ఎస్ మండల దీక్షలా పనిచేయాలిపూర్తి సమయం కేటాయించి పనిచేసి గెలుపు కోసం కృషిచేయాలి అని కార్యకర్తలు స్వంత పనులు చూసుకుంటు వీలున్న ప్పుడు పార్టీకి సమయం ఇవ్వాలి అని అన్నారు.ఆదివారం మన నాయకుడు కెసిఆర్ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టును ప్రజల్లోకి తీసుకపోవాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య లక్ష్మారెడ్డి మండల పరిషత్ అధ్యక్షులు కృష్ణ నాయక్ జడ్పిటీసీ సామ్య నాయక్ సర్పంచులు దేవేందర్ వెంకటరమణ విక్రమ్ రంగా రెడ్డి క్యామ రాజు మురళిధీర్ రెడ్డి బుచ్చి బాబు గౌడ్ గోపాల్ పురుషోత్తం శేఖర్‌రాములు చిన్నఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**వనపర్తి ఎస్పీ రక్షిత కె మూర్తి**



**వనపర్తి క్రైం,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికల పై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ఇప్పటి వరకు 53 ఫిర్యాదులు రాగా 4 ఎఫ్ఐఆర్‌లు,38 ఈ పిట్టి కేసుతు నమోదు చేయగా 105 అవగాహన కార్యక్రమాలు, షీ టీంపని చేసే విధానంపై అవగాహనా కల్పించమన్నారు. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని వాటిలో ఫోటోలు,వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీసులకు నేరుగా సంప్రదించలేని వారు 6303923211 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.సమాచారాన్ని తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు.